మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాదరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 93474 45050



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :06 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 31-05-2024 పేజీలు :4 వెల : 2రూ






**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: తెలంగాణ కొత్త లోగో (కొత్త రాజముద్ర) దాదాపు ఖరారయ్యిందని గత 24 గంటలుగా హడావుడి జరిగిన సంగతి తెలిసిందే. అదిగో ఇదిగో రిలీజ్ అంటూ కాంగ్రెస్ నేతల మాటలు.. ఇక సోషల్ మీడియాలో అయితే ఇదిగో ఇదే ఫైనల్ అని ఫొటోలు తెగ వైరల్ అయ్యాయి. అయితే.. తెలంగాణ కొత్త రాజముద్ర ఆవిష్కరణ వాయిదా పడింది. తొలుత జూన్- 2 రిలీజ్ చేయాలని భావించిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పుడు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. జూన్-02న కాకుండా మరో రోజున రిలీజ్ చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. దీనిపై ఉన్నతాధికారులు సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే.. తెలంగాణ గీతం మాత్రమే జూన్-02నే విడుదల చేస్తారని తెలుస్తోంది. అయితే ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, తెలంగాణ ప్రజల్లో ఓ వర్గం నుంచి వస్తున్న వ్యతిరేకతతో ప్రభుత్వం పునరాలోచనలో పడిందనే టాక్ కూడా గట్టిగానే నడుస్తోంది. కొత్త లోగోలో ఏముంది..? కాగా.. కొత్త లోగోలో కాకతీయ తోరణం, చార్మినార్ స్థానంలో అమరవీరుల స్థూపానికి రేవంత్ రెడ్డి సర్కార్ అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. చట్టానికి, న్యాయానికి, ధర్మానికి ప్రతీకలైన మూడు సింహాల లోగోను పైభాగంలో పొందుపరిచినట్లు కొన్ని చిత్రాలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ఈ లోగోనే రేవంత్ ప్రభుత్వం దాదాపు ఖరారు చేసిందని వార్తలు గుప్పుమన్నాయి. మొత్తం 40కిపైగా డిజైన్లను కాంగ్రెస్ సర్కార్ పరిశీలించగా.. ఒక్కటి మాత్రం ఫైనల్ చేసిందని టాక్. మరో రెండు రోజుల్లో అవతరణ ఉత్సవాల నేపథ్యంలో రిలీజ్ చేయాలని నిర్ణయించినప్పటికీ వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడం జరిగింది.

## రాజకీయ కక్షతోనే రాజముద్రను మారుస్తున్నారు..





**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ అధికారిక చిహ్నంలో మార్పులు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.. చిహ్నంలో మార్పులు చేర్పులపై కసరత్తులు జరుగుతున్నాయి.. ప్రజలు, ప్రజాజీవితం, ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం తదితర అంశాలు ప్రతిబింబించేలా దీనిని రూపొందించేందుకు రేవంత్ సర్కార్ నిర్ణయించింది.. అయితే, అంతకుముందున్న చిహ్నంలోని చార్మినార్, కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తారనే ప్రచారం జరుగుతుండటంతో బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. తెలంగాణ చిహ్నం మార్పుపై గురువారం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతోంది బీఆర్ఎస్. హైదరాబాద్ చార్మినార్ దగ్గర జరిగిన నిరసనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. చిహ్నంపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. ఉద్దేశపూర్వకంగానే రాజముద్రను సర్కార్ మారుస్తోందని చెప్పారు. కేసీఆర్ పేరు వినిపించకూడదన్నట్టుగా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

2లో

## విత్తనాల సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసుకోవాలి: మంత్రి తుమ్మల



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: పత్తి, పచ్చిరొట్ట లభ్యత, విత్తనాల పంపిణీపై రాష్ట్రస్థాయి అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం సమీక్ష నిర్వహించారు. నకిలీవిత్తనాల విక్రయితలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, పోలీసులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలకు వచ్చిన విత్తనాల సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్లు, అధికారులకు ఆదేశించారు. సీడ్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... జిల్లాల వారిగా నేటికి 68,16,967 వివిధ కంపెనీల ప్రత్తివిత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మిగతా ప్యాకెట్లు కూడా జూన్ 5వ తేదీలోగా జిల్లాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇప్పటికే అన్ని జిల్లాల్లో రైతుల అవసరం మేరకు ప్రత్తి, జిలుగ విత్తనాలు పంపిణీ చేసినట్లు వివరించారు. ఆ విత్తనాలను జిల్లా కలెక్టర్లు రైతులకు సక్రమంగా చేరేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా ఎక్కడైనా రైతులు విత్తనాలు కొనుగోలు చేయడానికి భారీ సంఖ్యలో వస్తే కౌంటరులు ఎక్కువ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

2లో

## తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు సోనియా హాజరు..





**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ఆవిర్భవించి 2024 జూన్ 2 తో దశాబ్దం పూర్తవుతున్న తరుణంలో రాష్ట్రానికి సోనియా గాంధీ విచ్చేయనున్నట్లు తెలిపారు కాంగ్రెస్ నేతలు. జూన్ 2న ఉదయం 10.30కి పరేడ్ గ్రౌండ్?లో జరిగే కార్యక్రమానికి కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ హాజరుకానున్నారు. ముందుగా బేగంపేట విమానాశ్రయంలో దిగిన తరువాత నేరుగా అమరవిరుల స్థూపం వద్దకు చేరుకుని నివాళులు అర్పించనున్నారు. ఆ తరువాత పరేడ్ గ్రౌండ్స్?లో ఏర్పాటు చేసిన రాష్ట్ర అవతరణ దినోత్సవంలో పాల్గొననున్నారు. సోనియా గాంధీ రాక నేపథ్యంలో భద్రతాపరమైన ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు అధికారులు. తెలంగాణలో దశాబ్ది ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సిద్ధమైంది రేవంత్ సర్కార్. ఈ తరుణంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఇప్పటికే కార్యక్రమం నిర్వహణపై ప్రత్యేకంగా శ్రద్ధపెట్టి ప్రణాళికలు రచించారు. ఇదిలా ఉంటే సీఎం రేవంత్ సర్కార్ ప్రభుత్వం తరఫున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు కూడా ప్రత్యేక ఆహ్వానం పంపించింది. జూన్ 2వ తేదీన ఉదయం 10 గంగలకు రాష్ట్ర ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్?లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల అధికారిక కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా మాజీ సీఎం కేసీఆర్?ను ఆహ్వానిస్తూ ప్రత్యేకంగా లేఖరాశారు సీఎం రేవంత్ రెడ్డి. అలాగే వ్యక్తిగత ఆహ్వాన పత్రిక పంపించినట్లు కూడా తెలిపారు. దానిని స్వయంగా కేసీఆర్?కు అందించాలని ప్రోటోకాల్ సలహాదారు హర్కర వేణుగోపాల్?కు, డైరెక్టర్ అరవింద్ సింగ్?కు సూచించారు. కేసీఆర్?ను స్వయంగా కలిసి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందించేందుకు కేసీఆర్ సిబ్బందితో చర్చలు కొనసాగిస్తున్నారు అధికారులు. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్ ఫామ్ హౌస్?లో ఉన్నారని సిబ్బంది తెలిపింది. అక్కడకు వెళ్లి స్వయంగా ఆహ్వాన పత్రిక, సీఎం రేవంత్ రెడ్డి రాసిన లేఖను అందించేందుకు హర్కర వేణుగోపాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్ ప్రయత్నిస్తున్నారు.

## వెల్లువెత్తిన విమర్శలు..



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర అధికార చిహ్నం ఆవిష్కరణ వాయిదా పడింది. తెలంగాణ అస్తిత్వానికే ముప్పుకలిగేలా అనాలోచిత నిర్ణయాలతో ముందుకెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్, తెలంగాణ సమాజం నుంచి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చిహ్నంలోని కాకతీయ కళాతోరణం చార్మినార్ తొలగింపుపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడంతో ప్రభుత్వం వెనుకడుగు వేసింది. జూన్ 2న రాష్ట్ర గీతం జయ జయయే తెలంగాణ గేయం మాత్రమే ఆవిష్కరిస్తామని ప్రభుత్వం తెలిపింది. అధికార చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై స్పష్టత రాకపోవడంతో పాటు 200 వరకు సూచనలు వచ్చినట్లు తెలిసింది. మరిన్ని సంప్రదింపులు జరిపిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది.

## ఆ లోగో మార్చాలి..

### కోదండరాం షాకింగ్ కామెంట్స్



2లో

# రాజకీయ కక్షతోనే రాజముద్రను మారుస్తున్నారు..

తెలంగాణ చారిత్రక కట్టడాలైన చార్మినార్, కాకతీయుల కళాతోరణాన్ని లోగోలో ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు కేటీఆర్. రాజకీయ కక్షతోనే రాజముద్రను మారుస్తూ.. మూర?పు నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు.అంతకుముందు రాష్ట్ర చిహ్నం నుంచి చార్మినార్ ను తొలగించడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. చార్మినార్ దశాబ్దాల తరబడి హైదరాబాద్‌కు ఐకాన్‌గా ప్రపంచంలోనే గుర్తింపు పొందిందని.. నగరం గురించి ఎవరైనా ఆలోచిస్తే వారు ప్రపంచ వారసత్వ హోదా పొందేందుకు అన్ని అర్హతలున్న చార్మినార్ గురించి ఆలోచించకుండా ఉండలేరని చెప్పారు. కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పనికిరాని కారణాలను సాకుగా చూపుతూ చార్మినార్‌ను రాష్ట్ర అధికారిక ముద్ర నుంచి తొలగించాలని భావిస్తోందంటూ ఎక్స్ లో రాశారు.

## విత్తనాల సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసుకోవాలి:

అదేవిధంగా ఎక్కడైనా రైతులు విత్తనాలు కొనుగోలు చేయడానికి భారీ సంఖ్యలో వస్తే కౌంటరులు ఎక్కువ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇకనుంచి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు ప్రతినిత్యం పర్యటిస్తూ విత్తనాల విక్రయ కేంద్రాలు, జిలుగ, జనుము సరఫరా చేసే కేంద్రాల్లో తనిఖీలు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గతవారంలో కురిసిన వర్షాలకు రైతులు దుక్కులు చేసుకొని సిద్ధంగా ఉన్నారని తెలిపారు.విత్తన కంపెనీలు ప్రణాళిక ప్రకారం ప్రత్తి విత్తన ప్యాకెట్లను జూన్ 5లోగా జిల్లాలకు చేర్చాలని ఆదేశించారు. అదేవిధంగా కొన్ని జిల్లాల్లో ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో ఒక కంపెనీకి చెందిన ఒకే రకమైన విత్తనాలనే రైతులు కోరుతున్నారని తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. అలా కాకుండా యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం మార్కెట్లో లభ్యమవుతున్న అన్ని విత్తన హైబ్రిడ్ల దిగుబడి ఒక్కటేనని ఈ విషయాన్ని రైతులందరికీ సంబంధిత కంపెనీలు తెలియజేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లావారి, కంపెనీవారిగా ప్రత్తివిత్తన ప్యాకెట్ల పంపిణీ, కొనుగోలు వివరాలను పరిశీలిస్తామని చెప్పారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ప్రత్తి మరియు పచ్చిరొట్ట విత్తనాలు అవసరం మేరకు ఉన్నాయని తెలిపారు. రైతుల అవసరం మేరకు విత్తనాలను ప్రభుత్వ ఆమోదిత దుకాణాల నుంచి కొనాలని సూచించారు. రైతులు విత్తనాలకు సంబంధించి ప్రతి కొనుగోలు బిల్లులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## ఆ లోగో మార్చాలి..కోదండరాం షాకింగ్ కామెంట్స్

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ఆవిర్భావ వేడుకలు నిర్వహించడాన్ని తాము స్వాగతిస్తున్నామని జన సమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండ రాం తెలిపారు.మొట్ట మొదటి సారిగా తమను ఆవిర్భావంతో ఈ ప్రభుత్వం భాగస్వామ్యం చేస్తుందని చెప్పారు. గతంలో ఎప్పుడూ ఈ ఆహ్వానం దొరకలేదని అన్నారు.గురువారం తెలంగాణ సచివాలయం మీడియా పాయింట్‌లో కోదండరాం మాట్లాడుతూ... తాము కోరుకున్న రాష్ట్ర గీతం, చిహ్నాన్ని ప్రభుత్వం తీసుకువస్తుందని కొనియాడారు. జయ జయ హే తెలంగాణ పాట కొత్తగా రాసింది కాదని.. పాట రాసింది ఎవరు అనేది ముఖ్యం..పాడింది అనేది కాదన్నారు. చిహ్నంపై గత ప్రభుత్వం చర్చ జరిపి ఉంటే బాగుండేదన్నారు. ఆ రోజు చిహ్నంపై అభ్యంతరాలు ఉన్నా ఏమి చేయలేని పరిస్థితి ఉందన్నారు. ప్రజల జీవన విధానం, సంకృతి ప్రతిభించించే విధంగా ఉండాలని చెప్పుకొచ్చారు. ఆనాడు మార్పులు చేర్పులు చేయాలని ఉన్నా జరగలేదన్నారు. లోగో మార్చితేనే బాగుంటుందని తన అభిప్రాయమని తెలిపారు. కట్టడాలు మాత్రమే చిహ్నం కాదని...కొత్త లోగోలో కూడా కట్టడాలు ఉంటాయని అనుకుంటున్నానని అన్నారు.ఛత్తీస్‌గడ్ లోగోలో కూడా కట్టడాలు ఉన్నాయన్నారు. ఉద్యమ కారుడు, మాజీ ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను ప్రభుత్వం వేడుకలకు ఆహ్వానిస్తుందని కోదండరాం తెలిపారు.

## మద్యం ప్రియులకు అడ్డాగా మారిన... మినీ క్రీడా స్టేడియం

**స్టేడియం లోపల ఒక ప్రక్క మందు బాటిల్లు... మరొక ప్రక్క రాళ్లు.**
**గ్రౌండ్లో ఇబ్బందులు.... పడుతున్నామని వాకర్స్ ,క్రీడాకారుల ఆవేదన...**
**అధికారులు పట్టించుకోని నైట్ వాచ్ మెన్ ని కేటాయించాలని వేడుకోలు..**



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 30: తుంగతుర్తి మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఒక పక్క మందు ప్రియుల మద్యం బాటిళ్లు మరొక పక్క ఈ మధ్యకాలంలోనే రైతులకు కొనుగోలు కేంద్రంగా మార్చి ధాన్యం అమ్మకాలు సాగించిన, సమయంలో రైతులు అక్కడనే రాళ్లు పడి వేయడం, సదరు కొనుగోలు యజమాని నిర్లక్ష్యంతో ఉదయం పూట గ్రౌండ్లో వాకింగ్ చేయడానికి వచ్చిన ప్రజలకు మరొక ప్రక్క క్రీడాకారులు ఆడుకోవడానికి రాళ్లు ఉండడంతో ఇబ్బందిగా మారుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మినీ స్టేడియం నేషనల్ హైవే కి దగ్గరగా ఉండటంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులు, మరొక పక్క మండలంలో ఉన్న జులాయి గుంపు నియమ నిబంధనలు అతిక్రమించి రాత్రి వేళలో స్టేడియం లోకి వెళ్లి మద్యం సేవించి పైగా అక్కడే బాటిల్స్ వేయడం, కొంతమంది మత్తులో పగలగొట్టడం జరుగుతుంది. కావున మండల సంబంధిత అధికారులు, పోలీస్ అధికారులు తక్షణమే జరుగుతున్న సంఘటన పట్ల రాత్రివేళ నిఘా పెంచి, విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని వాకర్స్, క్రీడాకారులు, మేధావులు కోరుతున్నారు.

# పీర్జాదిగూడలో రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలను విజయవంతం చేద్దాం

ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి




మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ధి కాలం గడుస్తున్న సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగింపు వేడుకలు నిర్వహించాలని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారని పీర్జాదిగూడ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి తెలిపారు.మేయర్ జక్క వెంకట్ రెడ్డి, అధ్యక్షులు బండారి రవీందర్ సూచనల మేరకు వేడుకల నిర్వహణపై ఈరోజు బీఆర్ఎస్ కార్యాలయంలో సీనియర్ నాయకులు, డివిజన్




అధ్యక్షకార్యదర్శులు,కార్యకర్తలు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన పార్టీ బీఆర్ ఎస్ అని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాలు శాంతియుతంగా పోరాటంలో తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఆనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా జరిగినటువంటి ఉద్యమ ప్రస్థానమే తెలంగాణ రాష్ట్రం అన్నారు. నీళ్ళు, నిధులు, నియామకంపై జరిగిన ఉద్యమం తెలంగాణ ఉద్యమం అని, అనేక అపవాదులు, అవమానాలు గురైనా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే తప్ప ఈ ప్రాంతానికి విముక్తి లేదని, అభివృద్ధి సాధించదని కేసీఆర్ పట్టుదలతో తెలంగాణ నినాదాన్ని తీసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే కాళేశ్వరం లాంటి బహుళార్థక నిర్మాణం జరిగేది కాదని, తెలంగాణలో 24గంటల కరెంటు వాడినం అంటే తెలంగాణ ఉద్యమ విజయమన్నారు. రైతాంగం మూడు కోట్ల 20లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం పండించామంటే తెలంగాణ ఉద్యమేమన్నారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ధి కాలం గడుస్తు న్న సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగింపు వేడుకలు జూన్ 1వ తేదీ నాడు గన్‌పార్క్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్ బండ్ వద్దగల అమరజ్యోతి వరకు సాయంత్రం 7గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి, రాష్ట్ర సాధనలో ప్రాణా లు త్యాగం చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి ఘననివాళి అర్పిస్తారన్నారు. తెలంగాణ ఆవిర్భావ జూన్ 2న ముగింపు వేడుకల సభను తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించనున్నట్టు తెలిపారు. అదేరోజు హైదరాబాద్‌లో పలు దవాఖానాలలో అనాథ శరణాలయాలలో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. జూన్ 3న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ముగింపు వేడుకలు నిర్వహించి పార్టీ జెండాను, జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తారని వివరించారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా,యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్,ఆంజనేయులు, బాలరాజు,వెంకన్న,యాసారం శ్రీనివాస్, కిరణ్, జగన్ రెడ్డి,శంకర్ రావు, నాయకులు జోగి రెడ్డి,మల్లం వెంకటేష్ గౌడ్, చిత్ర సంతోష్ రెడ్డి,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి గిరిజన బాలికల గురుకులంలో గిరిజన బాలికలకు అందనంత దూరంలో సీఈసీ గ్రూపు విద్య ......





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 30: తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రతి నియోజకవర్గానికి ఒక గిరిజన గురుకుల పాఠశాల కావాలనే సదుద్దేశంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2015 వ సంవత్సరంలో తుంగతుర్తి గిరిజన బాలికల గురుకుల కళాశాల ను ఏర్పాటు చేసి అందులో యంపీసీ, బైపీసీ, సిఈసి మూడు గ్రూపులను కేటాయించింది. అప్పటినుంచి ఇప్పటివరకు మూడు గ్రూపులు కొనసాగుతున్నాయి. .2015 నుండి ఇప్పటివరకు కొన్ని వందల మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసించి పై చదువులకు వెళ్లారు . మండల కేంద్రంలో ఈ గ్రూపులు ఉండటం వల్ల మండల కేంద్రానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి గిరిజన బాలికలు చదువుకు దగ్గరై విద్యనభ్యసిస్తున్నారు.ఇదే గిరిజన గురకులం లేకపోయినట్లయితే 10వ తరగతి వరకు చదివించి ఆపై మా తల్లిదండ్రులు పెళ్లి చేసేటువంటివారు మేము చదువుకు దూరం అయ్యేవారం మధ్యలో చదువు ఆపేసేటువంటి పరిస్థితి ఉండేది కానీ ఈ గురుకులం ఇక్కడ ఉండడం వల్ల మాకు విద్య దగ్గర అయింది పై చదువులు చదువుకునేటువంటి అవకాశం మాకు మా తల్లిదండ్రులకు దక్కింది బాలికల గురుకులం అందుబాటులో ఉండటం వల్ల ఓ రెండు సంవత్సరాల పాటు విద్యను అభ్యసిస్తున్నము మాకు భద్రత తో పాటు పెళ్లి వయసుకు వచ్చేంతవరకు రెండు సంవత్సరాల విద్య ఉపయోగపడుతుంది. కానీ అసలు విషయం ఏంటంటే ఈ విద్యా సంవత్సరం తుంగతుర్తి గురుకులంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ మూడు గ్రూపులు ఉన్నాయి ఆ మూడు గ్రూపుల్లో అడ్మిషన్లు జరుగుచున్నవి స్పాట్ అడ్మిషన్లు మిర్యాలగూడ లోని అవంతిపురం బాలుర గురుకుల పాఠశాలలో ఈనెల 25వ తేదీన జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రెస్ నోట్ కూడా ఇవ్వడం జరిగింది.తీరా అక్కడకు వెళ్లేసరికి తుంగతుర్తి లో సీఈసీ గ్రూపు లేదు అక్కడ చేరాలనుకునే వాళ్లంతా చివ్వెంల గిరిజన గురుకులంలో చేరగలరని ఆర్ సి ఓ చెప్పడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు నిరాశ ఏర్పడింది .మేము తుంగతుర్తి సీఈసీ లోనే విద్యను అభ్యసిస్తాం తప్ప చివ్వెంలకు వెళ్లము మేము నివసించేటువంటి ప్రాంతానికి సూర్యాపేట సుమారు 70 కిలోమీటర్ల దూరం ఉంటుంది అదే తుంగతుర్తి అయితే మాకు 15 నుండి 20 కిలోమీటర్లు ఉంటుంది సుదూర ప్రాంతాలకు పంపించాలంటే మా తల్లిదండ్రులు పంపించలేరని దగ్గరైతే వ్యవసాయం చేసినటువంటి మా తల్లిదండ్రులు పంపడానికి సిద్ధంగా ఉన్నారు కావున మేము తుంగతుర్తి గిరిజన గురుకులంలో సీఈసీ గ్రూపులో చేరటానికి 15 నుండి 20 మంది ప్రస్తుతానికి సిద్ధంగా ఉన్నాం ఇంకా ఆ తర్వాత సప్లమెంటరీ 10వ తరగతి రిజల్ట్ వచ్చిన వాళ్ళు కూడా చేరడానికి సిద్ధంగా ఉన్నారు కాబట్టి అవకాశాన్ని అధికారులు ప్రజా ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే ఈ విషయాన్ని దురదృష్టి తో ఆలోచించి మమ్మల్ని రెండు సంవత్సరాలకు చదువులని దూరం చేయొద్దని ఇప్పుడు గ్రూపు తీసేయడం వల్ల ఇప్పుడు మేము ఆ తర్వాత వచ్చే మిగతా వాళ్ళు కూడా భవిష్యత్తు అంధకారం అవుతుందని ఈ గ్రూపు గతం లాగానే కొనసాగించాలని మీ అందరిని వేడుకుంటున్నామని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వాపోయారు

ప్రిన్సిపల్ వివరణ

మా పై అధికారుల ఆదేశానుసారం ప్రెస్ నోట్ ఇచ్చిన మాట వాస్తవమే అన్నారు. ఇక్కడ సిఇసి గ్రూపులో చేరాలని వచ్చే విద్యార్థులకు మా పై అధికారుల ఆదేశానుసారం చివ్వెంల గురుకులానికి పంపించమని తెలియజేశారు. అదే విషయాన్ని ఇక్కడికి వచ్చిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు అదే విషయాన్ని తెలియజేశాను.

# కోర్టు కేసులో ఉన్న భూమిలో అక్రమంగా బోర్లు

- నిబంధనలకు నీళ్లు, వాల్టా చట్టానికి తూట్లు
- పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది



కూకట్ పల్లి ( నమస్తే హైదరాబాద్): అధికారులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించడంతో పాటు అక్రమాన్ని సక్రమం చేసుకునే విధంగా వివాదంలో ఉన్న భూమిలో ఆరు బోర్లు వేసి తప్పు దోవ పట్టిస్తున్న సంఘటన 1007 సర్వే నంబర్ లో బయటపడింది. కోర్టు వివాదంలో ఉన్న భూమిలో అక్రమంగా బోర్లు వేసిన పట్టించుకునే నాథుడు కరువయ్యారు. వాల్టా చట్టానికి నిబంధనలకు తూట్లు పొడుస్తు అక్రమంగా బోర్లు వేసినా సంబంధిత అధికారులు స్పందించడం లేదు. చట్టాన్ని చేతిలోకి తీసుకుని రౌడీ మూకల కనుసైగల్లో అక్రమంగా ఒకే చోట ఆరు బోర్లు వేసిన సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వారి అవినీతికి నిదర్శనం. నిబంధనల ప్రకారం బోర్లు వేయాలంటే రెవెన్యూ అధికారులచే వాల్టా చట్టం కింద అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే రెవెన్యూ అధికారుల నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా అక్రమంగా బోర్లు వేయడం చట్ట విరుద్ధం. కూకట్ పల్లి మండలంలోని ఖైతలా పూర్ సమీపంలో గల 1007 సర్వేనెంబర్ లో దాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తోపాటు మరికొందరికి 36 ఎకరాల భూమి ఉంది. అయితే ఆ భూమి గత కొన్ని సంవత్సరాలుగా కోర్టు కేసులో ఉంది. అయితే ఎన్నికల కోడ్ లో ఉద్యోగులు బిజీబిజీగా ఉండగా అక్రమ దారులు రౌడీల సహకారంతో ఒకే చోట ఆరు బోర్లు వేయడం విశేషం. ఈ విషయమై ఓ వర్గం వారు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించినప్పటికీ పోలీసు అధికారులు మాత్రం సహకరించడం లేదని తెలుస్తోంది. గత ప్రభుత్వ హాయంలో అవినీతికి అలవాటు పడిన అధికారులు ప్రస్తుత ప్రభుత్వంలో సైతం అక్రమాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. తమ భూమిలో అక్రమంగా ఆరు బోర్లు వేసారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా వాటిని సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధమయ్యారు. అయితే పోలీస్ ప్రొటెక్షన్ కోసం రెవెన్యూ అధికారులు ఫిర్యాదుదారున్ని అల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసి ప్రొటెక్షన్ కోరాల్సిందిగా సూచించారు. అక్రమంగా వేసిన బోర్లను సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారులు సుముఖంగా ఉన్నప్పటికీ పోలీసులు మాత్రం రెవెన్యూ అధికారులకు సహకరించకపోవడం పోలీసు అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. పోలీసు అధికారులు ప్రస్తుతం ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం బట్టి చూస్తే ఇంకా ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లు భ్రమలో ఉన్నారన్న సందేహం వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసి అక్రమంగా బోర్లు వేసిన వారిపై చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలని బాధితులు కోరుతున్నారు.

## మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యం..

ఎంహెచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస.ఉపేందర్ మాదిగ



నమస్తే హైదరాబాద్ (హన్మకొండ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 7 నుండి జరుగే మాదిగల జన సభలను జయప్రదం చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మాదిగల జన సభలను విజయవంతం చేయాలని బుధవారం వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో మైస ఉపేందర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే ఏకైక లక్ష్యంగా మాదిగలు ఎంహెచ్ పిఎస్ సంఘం పనిచేయాలని రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల జనజాతర సభలు జూన్ నెల నుంచి అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. మాదిగల జన జాతర సభను ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే తేదిని త్వరలో ప్రకటిస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కార్యకర్తలు కార్యక్రమం విజయవంతం చేయడానికి సిద్దపడాలని కోరారు.

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి పై తప్పుడు ప్రచారం మానుకోవాలి

### బి ఆర్ఎస్ పార్టీ నాయకులపై మండిపడ్డ నల్ల శ్రీరాములు



దేవర్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు మాట్లాడుతూ గొల్లపల్లి, మన్ పహాడ్ దేవరుప్పుల, గ్రామాల పరిధిలో ఉన్న ఇసుకను తరలిస్తుంటే మా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వివిధ పార్టీల నాయకులు అడ్డుకున్నారనీ కాంట్రాక్టర్ ఎవరో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియదని అన్నారు పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ పనులు చెప్పుకొని కోట్లు రూపాయలు దోచుకున్నది బిఆర్ఎస్ పార్టీ కాదా అమాయక ప్రజలను మోసం చేసి దొంగతనంగా ఇసుక మాఫియా చేసింది మీ బిఆర్ఎస్ పార్టీ చరిత్ర అని గుర్తుపెట్టుకోవాలని నల్ల శ్రీరాములు మండిపడ్డారు. కొంతమంది బి ఆర్ ఎస్ పార్టీ లీడర్లు వారికి ఏజెంట్లుగా మారీ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డినీ కావాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు బదనాం చేస్తున్నారని అన్నారు. కాంట్రాక్టర్కు అనుమతులు ఎవరిచ్చారు తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించిన నల్ల శ్రీరాములు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి 75 ఎకరాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి ఇక్కడ ఉన్నటువంటి యువత జీవితంలో వెలుగు నింపాలని నిరుద్యోగ యువతకు జీవన ఉపాధి చూపించాలని గొప్ప లక్ష్యాన్ని ఎంచుకున్నటువంటి నాయకురాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి వారి చేస్తున్న అభివృద్ధిని చూసి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారని తెలిపారు. ఇసుక విషయంలో తప్పుడు ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తగిన గుణపాఠం తప్పదని మండిపడ్డ నల్ల శ్రీరాములు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, కాసారాపు ధర్మారెడ్డి, బోనగిరి యాక స్వామి, తోటకూరి పాండు కృష్ణ యాదవ్, దామర అనిల్, వాడపల్లి పుల్లయ్య, బిల్లా రామ్ రెడ్డి, ప్రభాకర్, సంపత్, గంగరాజు ఉమేష్, మహేష్, అశోక్, సాత్విక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు

## తోటి స్నేహితురాలుకి ఆర్థిక చేయూత

–కూతురు పేరుపై రూ.40 వేలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్సడ్ డిపాజిట్



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి):పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన 2004–2005పదవ తరగతి బ్యాచ్ స్నేహితురాలు మారోజు శ్వేత తండ్రి ఆరు ఏండ్ల క్రితం చనిపోయాడు. అలాగే ఒక నెల క్రితం శ్వేతా భర్త అనుకోకుండా గుండెపోటుతో చనిపోగా ఆకుటుంబం ఆర్థికంగా బాధపడు తున్నారు. తనతో చదువుకున్న తన తోటి స్నేహితురాలు కుటుంబాన్ని ఆదుకోవడానికి తోటి స్నేహితులు తన కుటుంబానికి ఆర్థిక చేతను అందించేందుకు 40 వేల రూపాయలను శ్వేత కూతురిపై పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి పాస్ పుస్తకాన్ని శ్వేతకు అందించారు ఈ కార్యక్రమంలో రాపాక అనిల్ కుమార్ గాదపాక కిరణ్ కుమార్ ఆంజనేయులు వడ్లకొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వన్నెకాల అంజయ్య చిత్రపటానికి నివాళులర్పించిన నల్ల శ్రీరాములు



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వన్నెకాల అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు తన నాయకులు కార్యకర్తలతో మృతి చెందిన వన్నె కల అంజయ్య ఇంటి దగ్గరికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నల్ల శ్రీరాములు మాట్లాడుతూ. వన్నెకాల అంజయ్య మృతి చెందడం చాలా బాధాకర విషయమని ఆయన కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేశారని గుర్తు ఆయన ఆత్మకు శాంతించాలని భగవంతుని కోరుకున్నారు.ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నల్ల శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలోని. మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రతన్, మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, బోనగిరి య క స్వామి, దావేరా అనిల్ కుమార్, సిద్ధులు, నిమ్మల గణేష్, చరణ్, ప్రదీప్ సాత్విక్ ,అశోక్ ,మహేష్, తదితరులు పాల్గొన్నారు,

## ఆర్థిక సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తిప్రతినిధి మే 30: మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన బాలగాని మల్లికార్జున్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు ఎక్కి జారిపడి చికిత్స పొందుతూ మరణించడంతో ఆ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ గురువారం అండగా నిలిచారు. ఈ మేరకు మండల బీఆర్ఎస్ నాయకుల ద్వారా ఆ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు గౌడ్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బర్ల సోమన్న, మాజీ ఉప సర్పంచ్ తెడ్డు హరిబాబు, వార్డు సభ్యులు లింగయ్య, నగేష్, యాకయ్య, చిట్టి, వెంకట చారి, సురేష్, భాస్కర్, సాలయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిని సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ,తొర్రూర్ పట్టణ కేంద్రంలోని డాక్టర్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, దావేరా అనిల్ కుమార్, బోనగిరి యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు

# సినిమా



## చిరంజీవికి గోల్డెన్ వీసా..



పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గోల్డెన్ వీసా ను ఆయన అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి %ఖూజు% ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుంది. తాజాగా దీన్ని అందుకున్న సినీ ప్రముఖుల లిస్ట్‌లో మెగాస్టార్ కూడా చేరారు. దీంతో అభిమానులు శు భాకాంక్షలు చెబుతున్నారు. పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, నటులు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు పదేళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఇంతకుముందు.. చిత్ర పరిశ్రమకు చెందిన రజనీకాంత్, షారుక్ ఖాన్, అల్లు అర్జున్, దుల్కర్ సల్మాన్, త్రిష,కాజల్ తదితరులు ఈ వీసా అందుకున్నారు. ఇక సినిమాల విషయాకొస్తే.. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ చిత్రంగా రూపుదిద్దుకుంటున్న ఈ మూవీని రూ.200 కోట్లతో నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది

## తాత రూపం దేవుడు నీకు ఇచ్చింది అందుకే అన్న



యంగ్ టైగర్ ఎన్టీఆర్ .. ఈ పేరు కున్న క్రేజ్.. ఆ పేరు వెనకున్న రికార్డ్స్ అందరికి తెలిసిందే. నందమూరి వారసుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని సినీ ఇండస్ట్రీలో స్టార్ గా ఎదిగాడు తారక్. తారక్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చిన్న పిల్లాడిని అడిగినా ఎన్టీఆర్ గురించి చెప్తాడు. నటనలో తాతకు తగ్గ మనవడు అనిపించుకున్నాడు తారక్. మొన్నటి వరకు టాలీవుడ్ స్టార్ హీరోగా ఉన్న తారక్ ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. తన నటనతో విదేశాల్లో ఉన్న ప్రేక్షకులను కూడా అబ్బురపరిచాడు. ఇతర దేశాల్లోనూ ఎన్టీఆర్ కు మంచి ఫ్యాన్ బేస్ ఉంది. ఎంత ఎదిగిన ఎన్టీఆర్ ఎంతో ఒదిగి ఉంటాడు. స్టార్ అనే గర్వం లేకుండా తన తోటివారితో సరదాగా ఉ ంటాడు. ఇవి ఇండస్ట్రీలో చాలా మంది .. చాలా సందర్భాల్లో చెప్పిన మాటలే. తాజాగా ఓ సీనియర్ నటి కూడా తారక్ పై ప్రశంసలు కురిపించారు.

## రోడ్ల పక్కన దొరుకుతుంది చిన్నచూపు వద్దు.




మన జీవన విధానమే మనల్ని కాపాడుతుంది అని ఆయుర్వేదం చెబుతుంది. సమయానికి తినడం, సమయానికి పడుకోవడం, కాస్త వ్యాయామం మనల్ని అనారోగ్యానికి దూరంగా ఉంచుతాయి. ఇక మన ఇళ్ల పక్కన దొరికే.. రకరకాల ఆకులు.. చాలా రకాల రోగాలను తరిమి కొట్టేందుకు ఉపయోగపడతాయి. అందులో ముందుగా చెప్పుకోవాల్సింది మునగాకు గురించింది. మునగాకు బ్లడ్ ప్రెజర్‌ను అదుపులో ఉంచుంది. ఎముకలను బలవర్ధంగా మార్చుతుంది. తిన్న ఫుడమ్ మంచిగా జీర్ణమయ్యేందుకు ఉపయోగపడుతుంది. ఇంకా మునగాకు వల్ల ఏం ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం%ౌ మునగాకులో బీటాకెరొటిన్ బాగా ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. ఈ ఆకుల నుంచి ఐరన్ దండిగా లభిస్తుంది. పప్పు, కూర, వేపుడు, పొడి%ౌ% ఇలా వివిధ రకాలుగా మునగాకును ఆహారంలో చేర్చుకుంటే ఎనీమియా సమస్యను తరిమికొట్టొచ్చుపాలతో పోలిస్తే మూడొంతుల క్యాల్షియం మునగాకులో ఉంటుంది. 100 గ్రాముల మునగాకు నుంచి దాదాపు నాలుగు వందల మైక్రోగ్రాముల క్యాల్షియం శరీరానికి అందుతుంది. దీన్ని పొడిలా, కూరల్లో వేసుకుని తీసుకుంటే ఎముక సంబంధ సమస్యలు రావు. మునగాకులోని కొన్ని రసాయనాలు రక్తనాళాలు గట్టిగా మారకుండా పనిచేస్తాయి. వీటిలో ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించే గుణం ఉంటుందిదీనిలోని పీచు తిన్న ఫుడ్ త్వరగా జీర్ణమయ్యేందుకు సాయపడుతుంది. అంతేకాదు కొలెస్ట్రాల్‌ను బయటకు పంపేస్తుంది. కాబట్టి ఊబకాయులు తమ డైట్‌లో దీన్ని చేర్చుకోవచ్చు. ఈ ఆకుల్లో విటమిన్-సి కూడా పుష్కలంగా ఉంటుంది. దీన్ని తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది.వీటిలోని పొటాషియం బీపీని తగ్గిస్తుంది. పీచు రక్తస్థాయులను క్రమబద్ధీకరిస్తుంది. షుగర్ పేషెంట్స్ ఎక్కువగా తీసుకుంటే మంచిది. మలబద్ధకంతో బాధపడేవారు ఈ ఆకులను తరచూ తీసుకుంటే సమస్యను ఎదుర్కొనవచ్చు.మునగలోని ఫైటోకెమికల్స్, పాలీఫినాల్స్ శరీరంలోని మలినాలను తరిమికొట్టి.. రక్తంలోని ఫ్రీరాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దెబ్బతిన్న కాలేయ కణాలను సరిచేయడానికి, ఆక్సీకరణ స్థాయిలను తగ్గించడానికి, ప్రోటీన్ స్థాయిలను మెరుగుపరచడానికి మునగ ఆకు మీకు చక్కగా ఉపయోగపడుతుంది.

## మీరు కూడా ప్లాస్టిక్ బాక్సులోనే ఆహారం తీసుకెళ్తున్నారా..



ఈ రోజుల్లో చాలా మంది స్టీలు, రాగి పాత్రలను వదిలేసి ప్లాస్టిక్ వాడకానికి అలవాటుపడుతున్నారు. ప్రజలు తమ నిత్యజీవితంలో ప్లాస్టిక్ వినియోగంపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఇంటి నుండి మార్కెట్ లేదా స్కూలు, ఆఫీసు వరకు ప్రతిచోటా ప్లాస్టిక్ ఆక్రమించేసింది. డ్రింకింగ్ వాటర్ బాటిళ్ల నుంచి ఫుడ్ ప్యాకేజింగ్ బాక్సుల వరకు ఎక్కడ చూసినా ప్లాస్టిక్ మయంగా మారింది. కానీ, ప్లాస్టిక్‌ని ఎక్కువగా వాడటం వల్ల ఆరోగ్యంతో పాటు ప్రకృతికి కూడా అనేక విధాలుగా హాని కలుగుతుందని మీకు తెలుసా? ఈ రసాయనంతో తయారైన ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల ఆరోగ్యానికి చాలా హాని కలుగుతుంది. ప్లాస్టిక్ కంటైనర్‌లో ఉంచిన నీరు కూడా దానితో సంబంధంలోకి వచ్చిన తర్వాత కలుషితమై విషపూరితం అవుతుంది. ప్లాస్టిక్ టిఫిన్ వాడకం వల్ల ఆరోగ్యానికి చాలా హాని కలుగుతుంది. ప్లాస్టిక్ టిఫిన్‌లో ఉంచిన ఆహారాన్ని తినడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉంది.నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడటం ఆరోగ్యానికి చాలా హానికరం. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాల గురించి తెలుసుకుందాం. అనేది అనేక ప్లాస్టిక్ ఉత్పత్తులలో కనిపించే రసాయనం. ఇది హార్మోన్ల అసమతుల్యత, పునరుత్పత్తి ఆరోగ్యం, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుంది.అనే రసాయనం కూడా ప్లాస్టిక్‌లో ఉంటుంది. ఇది ప్లాస్టిక్‌ను ఫ్లెక్సిబుల్‌గా చేస్తుంది. కానీ, ఇది ఆరోగ్యానికి హానికరం. ముఖ్యంగా పిల్లలకు అత్యంత హని కలిగించేదిగా నిపుణులు చెబుతున్నారు. ప్లాస్టిక్ టిఫిన్లు లేదా బాటిళ్లలో వేడి ఆహారాన్ని లేదా నీటిని ఉంచడం వల్ల ఆరోగ్యానికి హాని కలిగించే ప్లాస్టిక్ రసాయనాలు ఆహారంలోకి చేరుతాయి. అంతే కాకుండా ప్లాస్టిక్‌ని అధికంగా వాడటం వలన అది విచ్ఛిన్నమై మైక్రోప్లాస్టిక్ కణాలు ఏర్పడతాయి. అవి ఆహారం నీటిలోకి ప్రవేశించి మన శరీరంలోకి చేరిపోయి ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. -ప్లాస్టిక్ టిఫిన్లు ఎక్కువ కాలం ఉపయోగించలేరు. ఇవి త్వరగా అరిగిపోతాయి లేదా పాడైపోతాయి. దీంతో అవి చెత్తకుప్పల్లో పడుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలను సక్రమంగా పారవేయకపోతే పర్యావరణంలోకి వ్యాపించి నీరు, వాయు కాలుష్యం ఏర్పడుతుంది. ఈ కాలుష్యం ఏదో ఒక విధంగా తిరిగి మానవ శరీరంలోకి చేరి ఆరోగ్యానికి అనేక విధాలుగా హాని కలిగిస్తుంది. ప్లాస్టిక్ టిఫిన్లు, సీసాలు కాలక్రమేణా ఆహారం, నీటిలో విచిత్రమైన రుచి, వాసనలను కలిగిస్తాయి. దీని వలన ఆహారం పాడవుతుంది. అందువల్ల వీలైనంత మేరకు తక్కువ ప్లాస్టిక్‌ను ఉపయోగించే ప్రయత్నం చేయాలి. ప్లాస్టిక్ టిఫిన్‌కు బదులుగా స్టీల్ లేదా గ్లాస్ టిఫిన్ వాడండి. అలాగే, ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లు తాగొద్దు, వీలైనప్పుడల్లా గ్లాసులో నీళ్లు తాగాలి. మీ సొంత స్టీల్ లేదా రాగి బాటిల్‌లో ఇంటి నుండి నీటిని తీసుకువెళ్లండి. మార్కెట్‌లో లభించే ప్లాస్టిక్ వాటర్ బాటిల్‌ను కొనుగోలు చేయవద్దు.

## అరటి ఆకులో ఇంత శక్తి ఉందా..?



మన చుట్టూ ఉన్న అనేక చెట్లు, మొక్కలు ఔషధ గుణాలతో నిండి ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలోని అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చు. అదేవిధంగా అరటి చెట్టుకు అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు కలుగుతాయి. ఆయుర్వేద దృక్కోణంలో, అరటి మొక్క చాలా ముఖ్యమైనది. అరటిపండు తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. ఇది శరీరానికి శక్తినిచ్చి జీర్ణక్రియకు తోడ్పడుతుంది. ఇందులో క్యాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల ఎముకల బలహీనతను దూరం చేస్తుంది.ప్రస్తుతం చాలా చోట్ల అరటి ఆకుల్లో ఆహారం తినటం అలవాటుగా చేసుకుంటున్నారు. అరటి ఆకుల్లో సహజసిద్ధమైన ఐరన్ కంటెంట్ ఉంటుంది. వాటిని ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. అరటి ఆకులను తీసుకోవడం వల్ల వాటిలోని ఔషధ గుణాలు శరీరానికి మేలు చేస్తాయి. అరటి ఆకులో భోజనం చేయడం వల్ల అది వంటకాల రుచిని, ఫ్లేవర్‌ను పెంచుతుంది. అరటి ఆకులు సహజమైన డిస్ఇన్ఫెక్టెంట్‌గా చెబుతారు. ఇవి ఆహారంలో ఉన్న హానికారక బ్యాక్టీరియాను నశించేలా చేస్తాయి.అరటి ఆకుల్లో పాలీపెనాల్స్, విటమిన్ ఏ, విటమిన్ సీ వంటి అత్యవసర పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. అరటి ఆకుపై భోజనం వడ్డించగానే ఆకులోఉండే ఈ పోషకాల్లో కొన్ని ఆహారంలోకి చేరతాయి. కొన్ని సింథటిక్ ప్లేట్లతో పోలిస్తే అరటి ఆకులు ఎలాంటి టాక్సిన్స్‌ను, హానికారక కెమికల్స్‌ను ఆహారంలోకి విడుదల చేయవు.అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. అరటి ఆకుల్లో ఉండే పాలీపెనాల్స్ డైజెస్టివ్ ఎంజైమ్స్‌ను ప్రేరేపించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరిచి పోషకాలను మెరుగ్గా గ్రహించేలా చేస్తాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి అనారోగ్యాల బారి నుంచి రక్షిస్తాయి. పార్కిన్సన్ వ్యాధికి చికిత్స చేయగల ఎంజైమ్ పాలీఫెనాల్ ఆక్సిడేస్ అరటి ఆకుల్లో ఉంటుందట.అరటి ఆకుల రసం తీసి వాడితే దగ్గు, జలుబు తగ్గుతాయి. వీటిని తీసుకోవడం వల్ల సాధారణ ఇన్ఫెక్షన్ల నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. అరటి ఆకులను ఆయుర్వేదంలో కూడా ఉపయోగిస్తారు. చర్మ సంబంధిత సమస్య ఏదైనా ఉంటే అరటి ఆకు పేస్ట్‌ను రాసుకుంటే వెంటనే తగ్గుతుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..